# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 22 జూలై 2023


## యువకుడు ఆత్మహత్య



పులివెందుల, జూలై 21, ప్రభాతవార్త ః

పులివెందుల పట్టణంలోని కరెంటు ఆఫీస్ సమీపంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న ఇంటిలో ఉరి వేసుకుని పోలిమేటి నరేంద్ర (21) అనే యువకుడు శుక్రవారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. అనంతపురం జిల్లా తలుపుల మండలం నంబుల పూలకుంటకు చెందిన నాగరాజు తన భార్యత సుజాతతో కలిసి కొన్నేళ్ల క్రితం పులివెందులకు వచ్చి కూరగాయల వ్యాపారం చేస్తూ తన పిల్లలతో కలిసి ఇక్కడే స్థిరపడ్డారు. వీరికి కుమారుడు నరేంద్ర, ఒక కుమార్తె ఉన్నారు. నరేంద్ర ఈ మధ్యనే ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఉద్యోగం లేక చెడు అలవాట్లు కూడా అలవరచుకున్నట్లు తెలిసింది. శుక్రవారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న ఎస్సై సత్యనారాయణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇతని మృతికి గల కారణాలు విచారించి వెల్లడిస్తామని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



సర్టిఫికేట్లు పంపిణీ చేస్తన్న దశ్యం

పీలేరు, జూలై 21 ప్రభాతవార్తః

ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం కేవి.పల్లె సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచి నాగలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రధానమైన 11 రకాల దవీకరణ పత్రాలను సమర్పించడానికి ఈకార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సది న్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో 426 మంది లబ్దిదారులకు దవపత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, స్పెషలాఫీసర్ విశ్వనాధ్, సభ్యులు సైఫుల్లాఖాన్, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి,హరిబాబు, చిన్న యర్రమరెడ్డి, శ్రీనివా సులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ రికార్డుల్లో 33 సెంట్లకు పట్టా లేదట..?

### - విచారణలో నిగ్గు తేల్చిన తహసీల్దార్ - ఆందోళన వ్యక్తం చేస్తున్న పెట్టుబడిదారులు

### - మరి రిజిస్ట్రేషన్ ఎలా చేశారంటూ ప్రశ్న..?







ప్రొద్దుటూరు క్రైం, జులై 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణ పరిధిలో ఉన్న జిల్లా ఆసుపత్రికి ఎదురుగా ఓ భారీ దుకాణాల సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఈ సముదాయాలలో ఎక్కువ మంది బంగారు వ్యాపారులు ఉండడం, దుకాణాల కోసం ఈ సముదాయాన్ని నిర్మిస్తున్న నిర్వాహకులకు భారీ ఎత్తున అడ్వాన్సులు చెల్లించారు. అయితే ఈ భవంతి నిర్మాణ సమయంలో ఇక్కడ ఉన్న భారత్ థియేటర్ యాజమాన్యం నుంచి కొనుగోలు చేసిన స్థలంలో 33 సెంట్లకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో పట్టా లేకపోవడంతఓ భవనాన్ని నిర్మిస్తున్న యాజమాన్యం ఆందోళనకు గురవుతోంది. గదుల కోసం డబ్బులు చెల్లించిన వారు ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్డీవోకు ఫిర్యాదులు వెళ్లడంతో పరిశీలించిన రెవెన్యూ అధికారులు**

ప్రొద్దుటూరు తహసీల్దార్ నజీర్ అహ్మద్ కొద్ది రోజుల క్రితం వీఆర్వోలు, సర్వేయర్లతో తనిఖీ చేసి ప్రస్తుతం భారీ భవంతిని నిర్మిస్తున్న ప్రాంతంలో కొలతలు వేశారు. ఈ భవనాన్ని నిర్మిస్తున్న యాజమాన్యం వద్ద ఉన్న పత్రాలు పరిశీలించారు. గత యజమానుల యాజమాన్య హక్కుల పత్రాల ఆధారంగా జరిగిన రిజిస్ట్రేషన్ పత్రాల్లో రామేశ్వరం గ్రామం పొలం సర్వే నెంబరు 490/2/3లో 33 సెంట్లు స్థలం అభ్యంతకరంఆ ఉండడంతో నిశితంగా పరిశీలించారు. ఈ భూమికి సంబంధించిన పత్రాలు ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయ రికార్డుల్లో లేనట్లు గుర్తించారు. మరి ప్రస్తుతం ఈ స్థలానికి సంబంధించి భూ యాజమాన్య పత్రాలను పరిశీలించగా భూ యాజమాన్య పత్రాలను పరిశీలించగా ఈ స్థలంలో ఉన్న పట్టాదారుని పేరు భారత్ థియేటర్ అని, తండ్రి పేరు సినిమా హాలని ఉండడం చూసి ఇది ఎలా సాధ్యమంటూ మరిన్ని రికార్డులు తిరిగేసినట్లు సమాచారం. ఈ 33 సెంట్లు స్థలం రెవెన్యూ శాఖకు సంబంధిందే అని నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులకు ఇచ్చిన నివేదికలో ఇప్పటికే 29 సెంట్ల స్థలంలో నిర్మాణాలు కూడా జరిగాయని రెవెన్యూ అధికారులు తెలిపారు. రికార్డులు పరిశీలన చేసుకొని కొనుగోలు చేయాల్సిన పరిస్థితుల్లో ఏకంగా 33 సెంట్లు సంబంధించి వివాదాస్పదంగా మారడం చర్చనీయాంశంగా మారింది. ప్లాన్ మంజూరు సమయంలో కూడా అధికారులు ఈ విషయాన్ని పసిగట్టలేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 33 సెంట్ల స్థలానికి సంబంధించి రికార్డుల్లో ఖాతా నెంబరు 258 టైటిల్ డీడ్ నెంబర్ 4783932050కే 258గా ఉంది. వివాదాస్పదమైన 33 సెంట్ల స్థలం విషయమై ప్రభాతవార్త ఆర్డీవోను, తహసీల్దార్లను సంప్రదించగా వారు అందుబాటులో లేరు. ఈ విషయమై జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులను సెల్‌ఫోన్ ద్వారా వివరణ కోరగా ఈ స్థలం ప్రభుత్వ స్థలంమని నిర్ధారణ అయితే చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని ప్రొద్దుటూరు తహసీల్దారు నజీర్ పూర్తిస్థాయిలో నివేదిక పంపించారని దానిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## రెండు నెలల్లో టిట్కో ఇండ్లు గృహ ప్రవేశాలు

### టిట్కో ఛైర్మెన్ ప్రసన్నకుమార్, ఎమ్మెల్యేలు



టిట్కో ఇండ్లను పరిశీలిస్తున్న ఛైర్మెన్, ఎమ్మెల్యేలు

మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :

రెండు నెలల్లో టిట్కో ఇండ్లు గృహ ప్రవేశాలు చేయనున్నట్లు రాష్ట్ర టిట్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్నకుమార్, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే, ఛైర్మెన్‌లు కలసి పట్టణ సమీపంలోని వెంకప్పకోట వద్ద నిర్మాణదశలో ఉన్న టిట్కో గృహ నిర్మాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణానికి సంబంధించి 1872టిట్కో గృహాల నిర్మాణాలు పూర్తి చేసి ఆగస్టు నెలలో ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే టిట్కో కాలనీల్లో మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. నాణ్యతగా నిర్మాణ దశలో ఉన్న టిట్కో ఇండ్లు గృహప్రవేశాలు చేసి పేదలకు అప్పగించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం టిట్కో ఇండ్లను నిర్మించడం జరిగిందన్నారు. ఇండ్లులేని ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీలతో పాటు టిట్కో ఇండ్లును ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం టిట్కో కాలనీలో సివరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్స్ ట్రైల్‌రన్ చేయించారు. ఈ కార్యక్రమంలో టిట్కో ఎస్‌ఈ జాన్‌సిమాన్, ఈఈ వెంకటముని, డిఈ బలరామయ్య, మున్సిపల్ డిఈ శిరీష, టిట్కో మున్సిపల్ సిఎల్‌టిసి ఎన్.లోకేష్, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడడమే ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే మేడా



ఒంటిమిట్ట, జూలై21, ప్రభాతవార్త:

రా ష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి లక్ష్యమని రాజ ంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గంగపేరూరు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు జెడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహా దారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజలకు సేవ చేస్తూ ముందుకు వెళుతున్నరన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మెహన్‌రెడ్డి కావాల్సిన ఆవసరం ఎంతైనా వుందన్నారు. తరువాత జెడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి ఆమర్ నాద్‌రెడ్డి, ఇరంగంరెడ్డి తిరుపాల్‌రెడ్డిలు ప్రసంగించారు. గంగపేరూరు గ్రామం నందు 757 ఇల్లు వున్నయి.615 ఇల్లును సర్వే పూర్తి చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇన్‌కం సర్టిఫికేట్‌లు151, ఇంటిటగ్రేటెడ్ సర్టిఫికేట్‌లు 148, ఆదార్ మొబైల్ లింక్ 19, ప్యామిలీ మెంబర్ సర్టిఫికేట్‌లు4, బర్త్‌సర్టిఫికేట్‌లు2, రైస్‌కార్డు సర్వీసెస్ 12 ఆందజేశారు. మొత్తం ఈ కార్యక్రమంలో245 సర్టిఫికెట్‌లను పంఫిణిచేశారు. ఆంతకు ముందుగా గంగపేరూరు గ్రా మ సచివాలయం, వైయస్సార్ హెల్త్‌క్లినిక్,రైతు బరోసా కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, సర్ప ంచ్ ఓబుల్‌రెడ్డి, ఎంపిటిసి సుబ్బారెడ్డి, మండల అధికారులు, మండల వైకాపా కన్వీనర్ శ్రీనివా సులరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ రఘురాంరెడ్డి, సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, నాయకులు కట్టానారాయణ, ఆబ్బిరెడ్డి,బాస్కర్,వెంకటసుబ్బయ్య,ఎరుకిల్‌రెడ్డి రోశయ్య, సుదాకర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నరు.

# ప్రకృతి వ్యవసాయంలో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న ఆంధ్రప్రదేశ్

### - పర్యావరణ రహిత గ్రామాలుగా మార్చడమే లక్ష్యం

### - ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ టి.విజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ విజయ్‌కుమార్

పులివెందుల, జూలై 21, ప్రభాతవార్త ః

ఆంధ్రప్రదేశ్‌లో 8లక్షల మంది రైతులతో విస్తృతస్థాయిలో ప్రకృతి వ్యవసాయం అమలవుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని, ప్రపంచ దేశాలన్నీ మన రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ పద్దతులను ఆ దేశాలలో అమలు చేయాలని మన రాష్ట్రంతో సంప్రదింపులు జరిపి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా అడుగులు ముందుకేసి రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ పరిశోధనలకు, విజ్ఞానానికి ప్రపంచ స్థాయి కేంద్రంగా తయారు చేయడానికి ర్మనీ దేశ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలీ అండ్ లర్నింగ్ ప్రోగ్రామ్స్‌ను పులివెందుల పట్టణంలోని అంతర్జాతీయ స్థాయి పశు పరిశోధనా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ విజయ్‌కుమార్ అన్నారు. పులివెందులలోని ఏపీకార్ల్ నందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాడ్యూల్స్‌తో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అకాడమీ ద్వారా రాబోయే 400 సంవత్సరాలలో 10వేల మంది రైతు శాస్త్రవేత్తలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ అకాడమీ ద్వారా రాష్ట్రంలో ప్రతి గ్రామానికి, ప్రతి రైతు భరోసా కేంద్రానికి రైతు శాస్త్రవేత్తను అందించి ప్రతి గ్రామాన్ని పర్యావరణ రహిత గ్రామంగా మార్చడమే ఈ అకాడమీ ప్రధాన లక్ష్యమన్నారు. అందుకే పులివెందులలో రైతు శాస్త్రవేత్తల కోర్సును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కోర్సు నాలుగేళ్లు ఉంటుందన్నారు. తరగతి గదిలోను, క్షేత్రస్థాయిలోను ప్రయోగాలు చేయడం జరుగుతుందన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులను వాడకుండా వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కోర్సు ద్వారా రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు మన రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ పద్దతులను వారి రాష్ట్రాల్లో అమలు పరిచేందుకు మన రాష్ట్రంలో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకున్నారన్నారు. మన రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్ది ప్రపం దేశాలకు పర్యావరణ రహిత వాతావరణాన్ని కల్పించి ఆదర్శంగా నిలిచేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. 200 మంది మెంటార్లకు ప్రకృతి వ్యవసాయ సాధికారిక సంస్థ ద్వారా రైతు శాస్త్రవేత్తల కోర్సు విధివిధానాల గురించి వివరించారు. ఈ క్యాక్రమంలో రైతు సాధికారిక సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రామారావు, సీనియర్ కన్సల్టెంట్ ఆయుడు, సీనియర్ అడ్వైజరు ములీధర్, అకాడమీ ఏవో శివారెడ్డి, లీడర్ సురేష్, మెంటార్లు పాల్గొన్నారు.

**- నేడు రైతు శాస్త్రవేత్తల కోర్సును ప్రారంభించనున్న వ్యవసాయ మంత్రి ః**

పులివెందులలోని ఏపీ కార్ల్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు శాస్త్రవేత్తల కోర్సు అకాడమీని శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.

# వ్యవసాయ రంగాన్ని లాభాలబాటలో నడిపించాలి

### వ్యవసాయ సలహా మండలి సమీక్షలో జె.సి. గణేష్ కుమార్



కడప, జూలై 15 ప్రభాతవార్త :

వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింత లాభాల బాటలో నడిపించి.. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని జేసీ జి. గణేష్ కుమార్ జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మన్ పి. శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా.. రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సహకాల కారణంగా ఈ ఖరీఫ్ సీజన్ లో సాధారణ సాగుబడి విస్తీర్ణ లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు గ్రామాల వారీగా ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేసారు. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు ఛైర్మెన్ పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతొందన్నారు. ఈ సీజన్లో పశువులకు గాలి కుంటు వ్యాధి అధికంగా సోకే అవకాశాలు అధికంగా ఉన్నాయని, అందుకు ముందస్తుగా నివారణా చర్యలు చేపట్టాలన్నారు. పశువులకు గొర్రెలు, మేకలు, పందులు తదితర చిన్న పెద్ద అనిమల్స్ కు సంబంధించి కొత్తగా వచ్చిన భీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపీ పీడి రవీంద్రరెడ్డి, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, ఆత్మ పీడి విజయ కుమారి, డీసిఓ సుభాషిణి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ ఎడి శ్రీనివాసుల రెడ్డి, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, సహకార, సివిల్ సప్లై, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## దేశానికి ఆదర్శంగా సీఎం జగన్ పాలన

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

IVలో


# దశాబ్దాలుగా నిరుద్యోగులపై నిర్లక్ష్యం..!

### - ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వృక్ష, ఖనిజ సంపదకు కొదవలేదు

### - లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు - వనరులున్నా పరిశ్రమలపై దృష్టి పెట్టని వైనం

### - ప్రజాప్రతినిధులతో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమిటి? - అన్నమయ్య జిల్లా దుస్థితి





(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన వనరులకు కొదవలేదు. అయినా దశాబ్దాలుగా ఇక్కడ నిరుద్యోగ యువతపై నిర్లక్ష్యం కొనసాగుతున్నది. అర శతాబ్దం నుండి జిల్లాలోని రాజంపేట పార్లమెంటు సభ్యులు నిరుద్యోగ యువత ప్రయోజనాలకు సంబంధించి ఒరగబెట్టిందేమి లేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వృక్ష, ఖనిజ సంపదకు జిల్లా ప్రసిద్ధి చెంది ఉంది. ఇక్కడ లభించే బరైటీస్ ఖనిజంతో పాటు ఎర్రచందనానికి ప్రపంచంలోనే అత్యధిక డిమాండ్ ఉంది. అంతకు మించి పండ్ల తోటలకు కూడా జిల్లా ప్రసిద్ధి. జిల్లాలో లభించే పండ్లు, వృక్ష, ఖనిజ వనరుల ఆధారంగా స్థానికంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు వీలున్నా దశాబ్దాలుగా ఇక్కడి నుండి ఎన్నికవుతూ వస్తున్న పార్లమెంటు సభ్యులు దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం. మామిడి పండ్ల సీజన్‌లో ఈ జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి ప్రాంతాల నుండి వందలాది వాహనాల్లో దేశంలోని వివిధ నగరాలకు మామిడి పండ్లు రవాణా అవుతుంటాయి. లక్షల ఎకరాలలో మామిడి తోటలు ఈ జిల్లాలో విస్తరించి ఉన్నాయి. అలాగే అరటి, నిమ్మ, బొప్పాయి, టమాటా, తమలపాకు తోటలకు ఈ జిల్లా ప్రసిద్ధి చెంది ఉంది. అలాగే పెన్నా, చెయ్యేరు, గుంజన, పుల్లంగేరు నదులు జిల్లా మీదుగా పారుతున్నాయి. చెయ్యేరు ఆధారంగా అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం కూడా రాజంపేట మండలం బాదనగడ్డ వద్ద జరిగి వరదల్లో కొట్టుకొనిపోయిన విషయం తెలిసిందే. అలాగే ఫించా ప్రాజెక్టు కూడా కొట్టుకుపోయింది. వర్షాధారంగా చెయ్యేరు నది ఆధారపడి ఉండడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి వర్షాలు పడ్డప్పుడు మాత్రమే ప్రయోజనాలు ఏర్పడుతున్నాయి. అలాగే గాలేరు-నగరి ప్రాజెక్టు కాలువ పనులు పూరి చేస్తే ఈ నదులు సాగునీటితో కళకళలాడుతాయి. జిల్లాలో లభించే పండ్లు, వృక్ష, ఖనిజ వనరుల ఆధారంగా స్థానికంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు వీలున్నా దశాబ్దాలుగా ఎలాంటి చర్యలు లేవు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఉపయోగం లేదు. కనీసం కడప ఉమ్మడి జిల్లాలో ఉండిన అన్నమయ్య జిల్లా కడపజిల్లాకు చెందిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఈ ప్రభుత్వ హయాంలోనైనా పారిశ్రామికంగా అభివృద్ధికా నోచుకుంటుందని భావించినా ప్రయోజనం లేకుండాపోయింది. దీంతో తమ బతుకులు ఇంతేనా అన్న ఆందోళన నిరుద్యోగ యువతలో వ్యక్తమవుతోంది. అలాగే ఇక్కడి నండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు దశాబ్దాలుగా జిల్లాను పారాశ్రామికంగా అభివృద్ధి పరిచేందుకు అవసరమైన చర్యలపై దృష్టి కేంద్రీకరించకపోవడం దురదృష్టకరం. జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో ఖనిజవనరులు, పండ్లతోటలు సంవృద్ధిగా ఉన్నాయని, మన ప్రాంతంలో ఉన్నటువంటి వనరులను ఇతర ప్రాంతాలకు తరలించడం కంటే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను తొలగించే చర్యలో భాగంగా పారిశ్రామికవేత్తలను మన ప్రాంతాలలోనే పెట్టుబడులు పెట్టే విధంగా వారిని ఆకర్షించి ప్రభుత్వ రాయితీలు కల్పించి ఈ ప్రాంతాల్లో భారీ పరిశ్రమలను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులను స్థానిక నిరుద్యోగ యువత కోరుతుంది. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రనిధులు, ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి గతంలో అనేకమార్లు తీసుకొచ్చినా ఫలితం లేదంటున్నారు. స్థానికంగా ఉండే వనరులతోనే పారిశ్రమికాభివృద్ధి చేసేందుకు అవకాశమున్న విషయాన్ని గుర్తించడం లేదంటున్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడం వర్షాలపై వ్యవసాయం ఆధారపడడం తదితర కారణాలతో విధిలేక ఇక్కడివారు గల్ఫ్‌దేశాలకు అర శతాబ్దంగా వెళుతున్నారని, స్థానికంగా ఉపాధి (మిగతా IIవ పేజీలో)

## పీలేరులో రైతు బజార్ ఏర్పాటుకు జేసీకి వినతి





పీలేరు, జూలై 21 ప్రభాతవార్తః

పీలేరులో రైతు బజారు ఏర్పాటుకు చొరవ చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ను జిల్లా వ్యవ సాయ సలహామండలి ఛైర్మన్ సుకుమార్, సభ్యు లు బోదేషావలి విజ్ఞప్తి చేశారు. రాయచోటిలో శుక్రవారం జేసీ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుకు మార్‌రెడ్డి, బోదేషావలి జేసీతో మాట్లాడుతూ పీలేరులో రైతు బజారు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని రైతు బజారు కోసం స్థల పరిశీలన కూడా పూర్తైందన్నారు. గత ఏడాది అక్టోబరు మాసంలోనే జిల్లా మార్క్‌ఫెడ్ అధికారులు స్థలాన్ని పరిశీలించి రైతు బజారు నిర్మానానికి త్వరలోనే పనులు చేపడుతామని ప్రకటించినప్పటికి కార్యరూపం దాల్చలే దన్నారు. సుమా రు 200 గ్రామాలకే కేంద్రబిందువుగా ఉన్న పీలేరులో రైతు బజారు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మంచి ధర, నిరుద్యోగ యువతకు ఉపాధి, వినియో గదారలకు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈమేరకు వారు జేసీకి వినతిపత్రం అంద జేశారు. రైతు బజారు ఏర్పాటు చేస్తే మంచి ఫలితం ఉంటుందని త్వరలోనే కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## దుకాణదారులు నిబంధనలు పాటించాలి



దువ్వూరు, జులై 21, ప్రభాతవార్త:

మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల వారు వ్యవసాయశాఖ రూపొందించిన నిబంధనలు పాటించి విక్రయాలు జరపాలని లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు దుకాణాల్లో నిల్వలను, వాటి నాణ్యతా ప్రమాణాలను, తూకాల్లో తేడాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రకాల బస్తాలను తూకాలు వేసి చూడగా సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురుగు మందుల విక్రయాలు జరిపే సమయంలో వాటిలో తయారు చేసిన, ముగింపు తేదీలు కచ్చితంగా ఉండాలని ముగింపు అయిన తరువాత నిల్వలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రసాయన ఎరువులు విక్రయించే సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యవసాయాధికారుల సూచనల మేరకు దాడులు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, ఏవో పద్మజా పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

ప్రొద్దుటూరు క్రైం, జులై 21, ప్రభాతవార్త:



జమ్మలమడుగు బైపాస్ రోడ్డులో పెట్రోలు బంకు ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీకొని శుక్రవారం యువకుడు దుర్మరణం చెందాడు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ముడివేల నాగేశ్వర్‌రెడ్డి జమ్మలమడుగు నుంచి ప్రొద్దుటూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జగనన్న సురక్ష పేదోళ్ళకు రక్ష

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :



జగనన్న సురక్ష పేదోళ్ళకు రక్షణ లాంటిదని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 34, 35 వార్డులకు సంబంధించి రామిరెడ్డి లేవుట్ సచివాలయం నందు 33వవార్డుకు సంబంధించి చౌడేశ్వరీ గుడివద్ద జగ నన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలతో ఇంటింటా లబ్దిచేకూర్చారన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికుల కోసం పెద్దపీత వేశారన్నారు. నేతన్న నేస్తం కింద ఏడాదికి అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికునికి ఏడాదికి రూ.24వేలు వేయడం జరిగిందన్నారు. చేనేతల సంక్షేమం కోసం అనేక పథకాలను కూడా ప్రవేశపెట్టారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందచేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. సచివాలయంలో ప్రజలకు 11రకాల సేవలను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. లబ్దిపొందుతున్న ప్రతి కుటుంబం వైకాపా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం లబ్దిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా రెడ్డి, వైస్‌చైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కౌన్సిలర్లు రామిశెట్టి శివయ్య, ఎస్‌వి.రమణ, ఎన్‌వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, డిఈ శీరీష, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు పరికరాలు పంపిణీ

మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం దివ్యాంగులు, వృద్దులకు ఉచితంగా పరికరాల పంపిణీ కార్యక్రమం సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్ణకిశోర్ ఆధ్వర్యంలో జరగనున్నట్లు వెలుగుస్కూల్ సెక్రటరి ఉదయ్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఉదయం 7.30గంటలకు పరికరాల కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందుకుగానూ అధార్‌కార్డు, రేషన్‌కార్డు, సదరన్ సర్టిఫికెట్ల జిరాక్స్ కాఫీలు, రెండు పోటోలు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మణిపూర్ ఘటనకు ప్రధాని బాధ్యత వహించాలి

### వీసీకే పార్టీ రాష్ట్ర నేత పిటిఎం శివప్రసాద్

మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :



మణిపూర్‌లో జరిగిన విధ్వంస ఘటనకు ప్రధాని నరేంద్రమోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వీసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంతటి అలర్లు అయినా గంటల్లోనే అదుపు చేయగల సైన్యం, సామర్థ్యం ఉన్న దేశానికి ఉన్న ఆరునెలలుగా మణిపూర్ తగలబడుతుంటే ప్రధానమంత్రి ఎందుకు అదుపు చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నిర్లక్ష్యం వల్ల మణిపూర్ మహిళలపై అఘా యిత్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రధాన 9ఏళ్ళ పాలన ఈఘటనతో తేటతెల్లమైందన్నారు. దేశమంతా మణిపూర్‌లా మారకముందే ప్రధాని తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి డిపోలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త:



ఆర్టీసి వన్‌డిపో ప్రాంగణంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్బంగా డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఏపిఎస్ ఆర్టీసి ఉద్యోగులను పిటిడి ఉద్యోగులుగా ప్రభుత్వం లో విలీనం చేయడం ద్వారా ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వ జీతాలు అమలు పరిచి, అధిక పెన్షన్ సౌకర్యం కల్పించడం పట్ల ముఖ్యమంత్రికి అభినం దనలు తెలిపారు. కరోనా సమయంలో ఆర్టీసి ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వడమే కాకుండా చనిపోయిన ఉద్యోగ కుటుంబసభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అసోసియేషన్‌నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలకు అంకురార్పణ

రామసముద్రం, జులై 21 ప్రభాతవార్త



మండలంలోని మొహరం వేడుకలకు అంకురార్పణ జరిగింది. మండలంలోని దిగువపేట, ఎగువపేట, తిరుమలరెడ్డి పల్లె, ఆర్.నడింపల్లెల్లో మొహరం వేడుకలు వైభవంగా జరుగుతాయి. అంకురార్పణ నుంచి పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మండలంలోని ప్రజలు, కర్నాటక తమిళనాడు నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## జ్ఞానాంభిక కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

మదనపల్లెక్రైం, జులై 21 ప్రభాతవార్త



మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు శుక్రవారం బెంగుళూరుకు చెందిన 24/7సంస్థవారు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ఎంపికై ఉద్యోగాలు సాధించినట్లు కరస్పాండెంట్ గురుప్రసాద్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సురభీ రమాదేవి, అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రకుమార్, ప్లేస్‌మెంటు అధికారి మహేష్‌బాబు అభినందించారు.

## పోలీసులకు ఆరోగ్యం, ఆత్మరక్షణ అవసరం : డిఎస్‌పి

మదనపల్లెక్రైం, జులై 21 ప్రభాతవార్త



మదనపల్లె సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందికి శుక్రవారం వీక్లీ పెరేడ్ ఫిజికల్ ఫిట్నెస్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్‌పి కేశప్ప మాట్లాడుతూ పోలీసులకు ఆత్మకరణకు సంబంధించి విధి నిర్వహణలో అప్రమత్తతకు సంబంధించి మదనల్లె యూత్‌కరాటే క్లబ్ అండ్ స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ ఫిజికల్ ఫిట్నెస్‌పై మెలకవలు తెలియజేశారు. ఈ సందర్బంగా సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారాయణ, శివాంజనేయులు, ట్రాఫిక్ సిఐ క్రిష్ణయ్య, ఎస్ఐలు సుబ్బారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్లివారిపల్లెలో గోబర్‌గ్యాస్‌ప్లాంట్లు ఏర్పాటు

కురబలకోట, జులై 21 ప్రభాతవార్త:



మట్లివారిపల్లె గ్రామంలో పశుసంపద ఎక్కువుగా ఉందని గోబర్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటుకు గ్రామ సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా డిపిఒ ధనలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం ఆమె ఆ గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా రికార్డులను పరిశీలించారు. మట్లివారిపల్లెలో ఇంటింటా పాడిపశువులు, ఎక్కువుగా ఉన్నాయని గ్లోబర్‌గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం చెత్తసంపద కేంద్రాన్ని సందర్శించారు. అక్కడే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని గర్బవతులపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలన్నారు. ఆమెవెంట గ్రామ సర్పంచ్ సోమురెడ్డి, మండల విస్తరణ అధికారి, ఎస్.అబ్దుల్‌షుకూర్, గ్రామ సెక్రటరీ ప్రవీణ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేఖర్‌లు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట

### ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు జులై 21, ప్రభాతవార్త



జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు, పేదలకు పెద్దపీట వేయడం జరిగిందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాలివీడు మండలంలోని ఎగువ అబ్బవరం గ్రామంలో ఉదయం 6.30 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, సర్పంచ్ నారే మల్లికార్జున నాయుడు, ఎంపిటిసి చిన్నపు రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని గొల్లపల్లె, హరిజనవాడ, నగరి, కుమ్మరపల్లె, ఎర్రయ్యగారిపల్లె, ఆంజనేయపురం, తమటం వారిపల్లె, గొట్టివీడు కస్పా, రెడ్డివారిపల్లె హరిజనవాడ, రెడ్డివారిపల్లె, ఎగువ తమటం వారిపల్లె, దొరెద్దులవాండ్లపల్లె,మామిళ్లవారిపల్లెలలో గడప గడపను శ్రీకాంత్ రెడ్డి సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ చూపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్లపు విశ్వనాథ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆవుల నాగ భూషణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, మండల జె.సి.ఎస్ కన్వీనర్ వెంకట రెడ్డి, మాజీ ఎంపిటీసీ దాసరి చిన్న రెడ్డి, మండల యూత్ లీడర్ వెంకట్రామిరెడ్డి, వైసీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,వెంకట శివా రెడ్డి,నాగ భూషణ్ నాయుడు, వేంకటాద్రి పాల్గొన్నారు.

## బోధన పరిశోధన విస్తృతికి కృషి జరగాలి

### వైవీయూ వీసీ ఆచార్య ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

వైవీయూ జులై 21, ప్రభాతవార్త



విశ్వవిద్యాలయం శాఖల అధిపతులు అకడమిక్‌గా పరిశోధనల పరంగా డిపార్ట్మెంట్లను బలోపేతం చేయాలని వైవీయూ వీసీ ఆచార్య ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. శుక్ర వారం విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి అధ్యక్షతన అకడమిక్ అంశం పై అన్ని శాఖల అధిపతులతో ఉపకులపతి ఆచార్య చింతాసుధాకర్ కుల సచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్యతో కలసి సమీక్షసమావేశం నిర్వ హించారు. ఈ సందర్బంగా ఉపకులపతి మాట్లాడుతూ సకాలంలో సిల బస్ పూర్తి చేయాలన్నారు. బోధన బోధనేతర సిబ్బంది ప్రతిఒక్కరూ సమయ పాలన పాటించాలన్నారు. విస్మరించేవారిపై చర్యలు తప్పవన్నారు. విద్యార్థుల హాజరు 75 శాతం ఉంటేనే పరీక్షల కు అనుమతించాలన్నారు. స్కాలర్లకు రీసర్చ్ మెథడాలజి క్లాసులు తీసుకోవాలని, హాజరు తప్పని సరన్నారు. ప్రతి డిపార్ట్మెంట్ వారం రోజుల్లో వెబ్ సైట్‌లో సమాచారం అప్డేట్ చేసుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయం శాఖలకు ఇచ్చిన నిధులు సకాలంలో ఖర్చు చేయలేదని, ఇకపై అయినా ఖర్చు చేయాలని సూచించారు. అందరం కలసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడుదాం అని కోరారు. కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు టి.శ్రీనివాస్, డీన్ లు ఆచార్య కె.కృష్ణారెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎ.జి.దాము, ఆచార్య పి.ఎస్ షావల్లీఖాన్, ఆచార్య చంద్రమతి శంకర్, ఆచార్య పార్వతి, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

## ఆదిరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం

మైదుకూరు జులై 21, ప్రభాతవార్త



మైదుకూరు మండలంలోని ఆదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో శుక్ర వారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మం డల తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది సచివాలయం కన్వీనర్‌లు సర్పంచులు లక్షిదేవి, బండి నాగేంద్ర పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్‌లను ఎంటువంటి డబ్బులు చెల్లించకుండా 24గంటలలో సచి వాలయం వద్ద ఇవ్వడం జరుగుతుందని పంచాయతిలో మొత్తం 11రకాల సర్టిఫికెట్‌లను 530మందికి అందించగా 580మంది శుక్రవారం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. జనగన్న నవరత్నాలను పార్టీలకు అతీతంగా ప్రజ లందరికీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు అందరు రాబోయే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని మల్లా సీఎం కావాలని ఆశీర్వదించాలని సర్పంచ్ బండి నాగేంద్ర ప్రజలను కోరాడు.

## మేలు జరిగి ఉంటే వైసిపిని తిరిగి గెలిపించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జులై 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం ద్వారా మేలు జరిగి ఉంటేనే తిరిగి రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 42, 43, 44 సచివాలయాల పరిధిలో 40వ వార్డు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ 41 వ వార్డు కౌన్సిలర్ గంజికుంట రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నుండి ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తక్షణమే మంజూరు చేశామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసిన ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిజంగా మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే వైసీపీని గెలిపించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలను లబ్దిదారుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ సివి రమణయ్య కౌన్సిలర్ రావులకొల్లు అరుణ గంజికుంట రామసుబ్బమ్మ వైసీపీ నాయకులు రావులకొల్లు నాగేంద్ర కుమార్ డీలర్ ఆంజనేయులు సచివాలయ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

కురబలకోట, జులై 21 ప్రభాతవార్త:



కురబలకోట గ్రామ పంచాయితీకి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం దుస్తులు సర్పంచ్ సుజాత, గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి చెందిన పారిశుద్ధ్య కార్మికులు 11మందికి రెండు జతల దుస్తులు, కాస్మోటిక్ వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌రజని, మనోహర్, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్‌లో అల్లర్లు, దాడులపై మోదీ మౌనం దేనికి : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు, జులై 21, ప్రభాతవార్త:



మణిపూర్‌లో మహిళల పట్ల అసాం ఘిక శక్తులు చేసిన దుశ్చర్య సంఘటన యావత్ సభ్య సమాజం సిగ్గు పడేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎ.వినయ్ కుమార్ తెలిపారు. అనంతరం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు మహిళలకు రక్షణ కరవైందన్నారు. మహిళలపై దాడులు, అవాంఛనీయ సంఘటనలు జరుగు తున్నాయన్నారు. కానీ అల్లర్లలో చాలా మంది చనిపోయారు కూడా. అది మరవక ముందే ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన ఘోరమైందన్నారు. మహిళల పట్ల అంత దారుణానికి పాల్పడ్డ తరువాత కూడా కేంద్రంలోని బీజేపీ ఏమి చర్యలు తీసుకుందన్నారు. కేంద్ర మంత్రులు కనీసం స్పందించని దుస్థితి ఉందని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వానికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రాష్ట్ర రాజకీయ నాయకులు వత్తాసు పలకడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో సుదర్శన్, సురేంద్ర, విష్ణు, మోహన్ పాల్గొన్నారు.

## నేడే ప్రత్యేక లోక్‌అదాలత్

కడప లీగల్, జులై 21, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ప్రత్యేక లోక్ అదాలత్‌లో మోటారు వాహనాల ప్రమాదాలకు సంబంధించిన కేసులు భూ సేకరణ కేసులను మాత్రమే రాజీ చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం 08562-258622, 24622 నంబర్లను సంప్రదించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి అన్నపూర్ణ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఐటీఐలో 27న జాబ్ మేళా

కడప వైద్యవిభాగం, జులై 21, ప్రభాతవార్త:

కడప ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 27వ తేదీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె.రత్నరాజు తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణులైన 19 సంవత్సరాలు నిండిన యువత తమ బయోడెటా, సర్టిఫికెట్లతో 27న ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వారి విద్యార్హతల మేరకు రూ.10వేల నుంచి రూ.15వేలు వరకు ఉంటుందని రూ.లక్ష మెడికల్ కార్డు బోనస్‌లు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 9154695289, 9014788255 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలకు అవగాహన

కడప వైద్యవిభాగం, జులై 21, ప్రభాతవార్త:

తెదేపా అధికారంలోకి వస్తే మహిళలకు జిల్లా పరిధిలో ఎక్కడికైనా పూర్తి ఉచితంగా బస్సు ప్రయాణాన్ని తెదేపా ప్రభుత్వం కల్పిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్‌రెడ్డి, కడప స్థానిక పాత బస్టాండులో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా ఆయనే కరపత్రాలను మహిళలకు అందజేస్తూ స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం మీద అవగాహన కల్పించారు. జగన్ ప్రభుత్వంలో ప్రస్తుతం పెరిగిన బస్సు ఛార్జీల గురించి మహిళలకు వివరించారు. పెరిగిన ధరలు, ఛార్జీలతో సతమతమవుతున్న ప్రజలకు ఊరట కల్పించే దిశగా మహిళలకు ఈ అద్భుతమైన పథకాన్ని చంద్రబాబునాయుడు తీసుకొస్తున్నారని ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబంపైన ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గుతాయన్నారు.

## కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, జులై 21, ప్రభాతవార్త:



ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలనలో ఎన్నో అరాచకాలు, విధ్వంసాలు, అన్యాయాలు జరుగుతున్నాయని వీటితో పాటు దొంగ ఓట్ల అక్రమాలకు పాల్పడుతున్నారని కనుక ప్రతి డివిజన్‌లో డివిజన్ ఇన్‌ఛార్జితో పాటు అక్కడున్న మిగతా కమిటీలు నాయకులు కలిసికట్టుగా ఈ దొంగ ఓటు అక్రమాలను ప్రతి ఇళ్ల సర్వే చేసి దొంగ ఓటు అక్రమాలను గుర్తించి తొలగించాలని, చనిపోయిన వారి ఓట్లు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని తొలగించే విధంగా చేయాలని వాలంటీర్లు ఓట్లు కార్యక్రమంలో పాల్గొనకుండా చూసుకోవాలని తెలిపారు. ఏ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగారెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఆలంఖాన్‌పల్లె తెదేపా సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విసాస్ హరి, నక్కల శివరాం, ఆమూరి బాలదాసు, సిటి అధ్యక్షులు శివ కొండారెడ్డి, ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రవిశంకర్‌రెడ్డి, డివిజన్ ఇన్‌ఛార్జిలు మహిళా నాయకులు అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష విజయవంతం : ఎంపీడీవో

కలికిరి, జులై 21, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా ప్రతి నిధులు, అధికారుల సహకారంతోనే విజయవంతమైందని కలికిరి మండలం ఎంపీ డీవో గంగయ్య తెలిపారు. మండలంలో 14 పంచాయతీలుండగా ఎంపీడీవో గంగయ్య ఒక టీంకు గాను, తహసీల్దార్ భాగ్యలత మరో టీంగా ఏర్పడి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని పంచాయతీల్లో స్థానిక ప్రజా ప్రతి నిధుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను అక్కడికక్కడే పంపిణీ చేశారు. మండలంలో 2604 కుల సర్టిఫికెట్లు, 2525 ఆదాయం, 122 కొత్త రేషన్‌కార్డులు, 11 ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు 520 ఆధార్ కార్డులకు ఫోన్ లింకేజీ సర్టిఫికెట్లను ప్రజాప్రతినిధులతో ఎంపీడీవో, తహసీల్దార్‌లు పంపిణీ చేయించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో కలికిరి మండల ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎస్‌కే రహీముల్లా బందోబస్తు ఏర్పాటు చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేందుకు సహకరించిన పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు, అన్నిశాఖల అధికారులకు ఎంపీడీవో కృతజ్ఞతలు తెలిపారు.

## కలికిరిలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతర్

### – ఓటరు సమగ్ర సర్వేలో వాలంటీర్లు

### – అభ్యంతరం వ్యక్తం చేసిన రాజకీయ పార్టీల నాయకులు

కలికిరి, జులై 21, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు అమలు కాకపోవడం పై వివిధ రాజకీయ పార్టీ నాయకులు మండిపడుతున్నారు. ఓటరు సమగ్ర సర్వేలో వాలంటీర్లు పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ శుక్రవారం కలికిరి మండలంలో ప్రారంభమైన పత్తేగడ పంచాయతీలో వాలంటీరు సహదేవ బీఎల్ఓలతో పాటు ఓటరు సమగ్ర సర్వేలో పాల్గొనడంపై తెదేపా నాయకులు మండిపడుతున్నారు. వైసీపీ నాయకులు వాలంటీర్లు ఓటరు సమగ్ర సర్వేలో పాల్గొంటూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఓటరు సమగ్ర సర్వేలో వాలంటీర్లు పాల్గొనకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## మౌళిక వసతులకు రూ.60లక్షలు మంజూరు

కురబలకోట, జులై 21 ప్రభాతవార్త:

కురబలకోట మండలంలోని 11 గ్రామ పంచాయితీలకు మౌళిక వసతల కల్పనకు రూ.60లక్షలు మంజూరు అయినట్లు ఎంపిపి దస్తగిరిసాబ్ తెలిపారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ఈనిధులు వెచ్చించినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఇటీవల నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 11రకాల పౌరసేవకు సంబంధించి 2100సర్టిఫికెట్లును లబ్దిదారులకు గ్రామసభల్లో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## ఘర్షణ కేసులో ఏడాది జైలు శిక్ష

### – రూ.10వేలు జరిమానా

కమలాపురం, జులై 21, ప్రభాతవార్త: మండలంలోని పందిళ్లపల్లెకు చెందిన షేక్ మస్తాన్ అదే గ్రామానికి చెందిన బోగాదిపై దాడి చేసిన ఘటనలో ఏడాది జైలు శిక్షణతో పాటు రూ.10వేలు జరిమానా విధించినట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. శుక్రవారం ఆయన పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. 2017లో బోగాదిపై మస్తాన్ ఘర్షణ పడి కొట్టి గాయపరిచాడు. బోగాది ఫిర్యాదు మేరకు అప్పట్లో కేసు నమోదైందన్నారు. పూర్వాపరాలు పరిశీలించిన ప్రొద్దుటూరు సబ్ కోర్టు జడ్జీ శివ ప్రసాద్ యాదవ్ శుక్రవారం నిందితునికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

## సమయపాలన పాటించని ఓడివిడు పంచాయతీ కార్యదర్శి

వీరబల్లి జులై 21, ప్రభాతవార్త



మండలంలోని ఒడివీడు పంచాయతీలోని సచివాలయంలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి అనే వ్యక్తి సమయపాలన పాటించడంలేదని స్థానిక సమాచారం. దీన్ని బట్టి స్థానిక విలేకరులు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కార్యాలయాన్ని సందర్శించగా ఆయన అక్కడ కనిపించ లేదు. ఈ విషయమై అక్కడి సిబ్బందిని విచారించగా కార్యదర్శి ఆలస్యంగా వస్తాడని సమాచారం. కడప జిల్లా కాజీపేటలో సంసారం ఉంటూ అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం ఓదివీడులో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు అన్నారు. ముఖ్యంగా అధికారులు ఆయా సచివాలయ పరిధిలో స్థిర నివాసం ఉండవలసి ఉంది కానీ అలా ఎవరు పాటించడం లేదు ప్రభుత్వ సూచనలు లెక్కచేయడం లేదు ఈ విధంగా ఆయన ప్రజలకు అందుబాటులో లేకపోవడమే కాకుండా ఆలస్యంగా రావడం ముందుగా వెళ్ళిపోవడం జరుగుతున్నది. కార్యదర్శి చేయవలసిన బాధ్యతను ఆగిపోవడం జరుగుతున్నది ప్రజలకు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో ప్రజల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానిక సమాచారం. సంబంధిత సచివాలయ అధికారులు సచివాలయాలను రోజు తనిఖీలు నిర్వహించి విధులకు సక్రమంగా హాజరయ్యేటట్లు చూడాలని వారి సమస్యలు పరిష్కారిం చుటకు కృషి చేయాలని అన్నారు. ఈ విషయమై సెక్రటరీని ఫోన్లో వివరణ అడగగా కాజీపేట నుంచి రావలసి ఉందని అందుకే ఆలస్యం అవుతుందని తెలిపారు.

## జీతాలు పెంచాలంటూ విఆర్‌ఎల నిరసన

రామాపురం జులై 21, ప్రభాతవార్త



చాలా సంవత్సరాలుగా గ్రామాల్లో వెట్టి చాకిరీ చేస్తున్న తమ జీతాలు పెంచడం లేదని రామాపురం మండలాని చెందిన వీఆర్ఎలు శుక్రవారం మండల కేంద్రమైన రామాపురంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించాలంటే ఇబ్బందికరంగా మారిందని గ్రామస్థాయిలో ఏ సమస్యలు వచ్చినా మొదట వీఆర్ఏ స్పందించాల్సి వస్తుందని తమ సేవలను గుర్తించి జీతాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. మొదట మండల స్థాయి లోనూ ఆ తర్వాత జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ ధర్నాలు నిరసనలు తెలియ జేసేందుకు వీఆర్ఎలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఎల సంఘం రామాపురం అధ్యక్షుడు శ్రీనివాసులు రామచంద్ర, రామకృష్ణ, మహబూబ్ బాషా, గాయత్రి, కాంతమ్మ పాల్గొన్నారు.

## వ్యాపారస్తుల, జిఎస్‌టి ఆడిటర్స్ సమస్యలు పరిష్కరించాలి

### ఏపీ ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షరీఫ్‌ఖాన్ వినతి

కడప జులై 21 ప్రభాతవార్త



శుక్రవారం కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ జిఎస్టి చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్‌ని ఏపీ టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. షరీఫ్ ఖాన్ తన తోటి ఆడిటర్స్‌తో కలిసి కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. కడప జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని రకాల వ్యాపార వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్బంగా షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ గత ఏపీ జిఎస్టి చట్టం వ్యాట్ చట్టంలోని సిఫార్స్ ఎఫ్ ఫార్మ్స్ లకు సంబంధించి అసెస్మెంట్ ఆర్డర్స్ డిపార్ట్మెంట్ వాళ్లు ఫైనలైజ్ చేసిన తరువాత జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని వేలకోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వీటికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఓటీఎస్ సిస్టం ద్వారా వ్యాపార వర్గాలకు చాలావరకు డిమాండ్స్ తగ్గించి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడిందని, మన రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని అమలు పరిచినట్లయితే రాష్ట్రంలోని కొన్ని వేల వ్యాపారస్తులు బాగుపడతారని ఇవే కాకుండా ఇటు వ్యాపార వర్గాలకు అటు ప్రభుత్వానికి లబ్ధి చేకూర్చే అంశాలు చాలా ఉన్నాయని వాటిని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి చర్చించాలని ఆలోచన తనకు ఉందని, కానీ మూడు సంవత్సరాల నుండి ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోసం ప్రయత్నిస్తున్న ప్పటికీ అపాయింట్మెంట్ దొరకడం లేదని రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న జిఎస్టి ప్రాక్టీషనర్లకు అపాయింట్మెంట్ ఇవ్వవల సిన ఆవశ్యకత ముఖ్యమంత్రి ఉందని, వీలైనంత తొందరలో ముఖ్యమంత్రి తమకి అపాయింట్మెంట్ ఇస్తే సమస్యలను విన్నవించి పరిష్కరించేందుకు కృషి చేస్తా నని తెలియజేశారు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు పి.వరదరాజులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎం.ఆం జనేయులు, కోడూరు సుబ్బయ్య, శ్రీనివాసులు, జై కృష్ణ, శివ, మన్సూర్ అలీ ఖాన్, తౌహీద్ ఖాన్ పాల్గొన్నారు.

## కరోనా వారియర్స్‌ను రెగ్యులర్ చేయాలి

### ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు.

బద్వేలు అర్బన్, జూలై 21 ప్రభాతవార్త :

కరోనా వారియర్స్‌ను రెగ్యులర్ చేయాలని, అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మైదుకూరు డివిజన్ కార్యదర్శి పి.సి.కొండయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు గౌతమి, పట్టణ నాయకులు నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తామని హామీలు ఇచ్చి నేడు ఆ హామీలను అమలుచేయక పోవడం సరి కాదన్నారు. పట్టణాల విస్తరణ పెరిగి ఘన, ద్రవ వ్యర్థ పదార్థాలు పెరిగాయని, వాటికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, మరణించిన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర బాబు, సుబ్బరాయుడు, రాజగోపాల్, రామప్ప, సత్యరాజు, చంద్రశేఖర్, కాల్వ శివకుమార్, దేవమ్మ, హరి, నాగార్జున, మోక్షమ్మ, ప్రవీణ్ కుమార్, చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి నిరంతరం కృషి

జమ్మలమడుగు, జులై 21, ప్రభాతవార్త:



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మండల అధ్యక్షులు చెరెడ్డి సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవరెడ్డిలు తెలిపారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని చిన్నవెంతుర్ల గ్రామంలో పెద్ద వెంతుర్ల రోడ్డు నుంచి యాదవ వీధి వరకు ఎంపీపీ నిధులు రూ.7 లక్షలు, గడపగడపకు రూ.6లక్షలు నిధులతో కలిసి రూ.13లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ఎంపీపీ, వైకాపా నేత చెన్న కేశవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం గ్రామాల్లో మురికినీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికా రులను ఆదేశించారు. ఈ సందర్బంగా చిన్నవెంతుర్ల గ్రామస్థులు సిమెంటు రోడ్డు వేసిందని ఎంపీపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ డీవో రామచంద్రారెడ్డి, ఏఈ వెంకటేశ్వర్లు,మౌలాలిరెడ్డి, నరసయ్య, పెద్ద సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ద్వారా మరిన్ని సేవలు



పోరుమామిళ్ళ, జూలై 21 ప్రభాతవార్త :1,2

జగనన్న సురక్ష ద్వారా మరిన్ని సేవలందిస్తారని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి రాష్ట్ర సలహాదారులు నాగార్జున రెడ్డి, యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని కవలకుంట్ల పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ముందుచూపుతో సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను సచివాలయ వ్యవస్థలోకి తీసుకువచ్చి వారం రోజుల లోనే ప్రజలకు ఉచితంగా ధృవపత్రాలు అందే విధంగా అందుబాటులోకి తేవడం హర్షించదగ్గ విషయం అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాల కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అందులో 42 రకాల సేవలను తీసుకువచ్చారన్నారు. ఇక రాబోయే రోజులలో భూముల రిజిస్ట్రేషన్లు, బస్సు, రైల్వే, విమాన టికెట్లు సచివాలయంలోనే అందుబాటులోకి తీసుకువస్తారని, అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా సచివాలయంలోనే అందుబాటులో ఉండే విధంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడం ఆయనకు ఆయనే సాటి అని, మరెవ్వరూ ఇలా చేయలేరని వారు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరళా అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మరోమారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అయినపుడే సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగుతాయని, సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా శరవేగంగా ముందుకు పోతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి, జడ్పీటీసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సి.బాష, చెన్ను రాజశేఖర్, సర్పంచ్ సావిత్రి, మండల ప్రత్యేక అధికారి డా॥ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్, తహసీల్దారు గంగయ్య, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థులు మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు



లక్కిరెడ్డిపల్లె, జులై 21, ప్రభాతవార్త:

డిజిటల్ తరగతుల ద్వారా విద్యార్థుల నుంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో 6 నుంచి 10 తరగతులకు డిజిటల్ తరగతులు ప్రారంభించారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రంతో పాఠాలు మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ తరగతులు పేద విద్యార్థులకు వరం లాంటిదని ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు విద్యను అభ్యసించాలన్నారు. మారుమూల ప్రాంత విద్యార్థులకు ఏపీ మోడల్ స్కూలు వరం అయితే అందులో డిజిటల్ తరగతులు ఎంతో గొప్ప విషయమన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, విద్యా సామగ్రి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు జమ్రద్వేగం శ్రీకళ, విజయకుమారి, విజయ, నాగయ్య, సుదాకర్, నిత్యపూజయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సుమియా అఫీస బాను, అరుణ కుమారి, భారతతి, ప్రసాద్, మురళీ నాయక్, సోమశేఖర్ నాయక్, రసూల్, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటి శ్రీచౌడేశ్వరిదేవి ఆలయానికి ఇన్వర్టర్ వితరణ

రాయచోటి, జులై 21, ప్రభాతవార్త:



రాయచోటి లోని కే. రామాపురంలోని చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయనికి బ్యాటరీ ఇన్వటర్ వితరణ నీలి రెడ్డేయ్యా,ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి సిబ్యాల విజయభాస్కర్, ఇద్దరుకలిసి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌడేశ్వరి దేవి గుడిలో చాలా కాలం నుంచి బ్యాటరీ ఇన్వేటర్ లేదు అని ఆలయ పూజారి ఆలయ కమిటీ సభ్యులకు చెప్పగా సిబ్యాల విజయ భాస్కర్,వెంటనే సునీత ఏజన్సీ నీలి రెడ్డేయ్యా,గారికి దుస్తికి తీసుకెళ్ళి చాలా కాలం నుంచి శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మ వారి ఆలయంలో బ్యాటరీ ఇన్వటర్ లేదు కరెంటు పోతే అమ్మరు మొబ్బులోనే వుంటున్నారు అని చెప్పి కనుక మిరు ఇన్వేటర్ ఇవండీ అని నీలి రెడ్డేయ్యా గారికి చెప్పగా తాము చాలా కాలం నుంచి అమ్మ వారికి ఎల్క్ట్రిక్ సామాన్లు ఇస్తున్నాను అన్నారు ఐనకుడ మిరు అమ్మ వారికి ఇన్వెస్టర్ వివసిండే అని అనగానే నీలి రెడ్డేయ్యా నేను ఇస్తాను అన్నారు అమాట చెప్పిన వెంటనే ఎందుకో తమ దగ్గర పది వేల రూపాయలు అని సిబ్యాల విజయభాస్కర్ 10 వెల రుపాయలు నీలి రెడ్డేయ్యా గారికి ఇచ్చామమ్మారు. ఈ కార్యమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జాకీర్ హుస్సేన్



రాయచోటి టౌన్ జులై 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో రాబోయే వర్షాకాలంలో హాస్టల్ విద్యార్థులు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ కోరారు రాయచోటి పట్టణం బాలికల వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులను చైతన్య పరచడానికి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధుల పట్ల విద్యార్థులను చైతన్య పరచడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాయచోటి అర్బన్ మెడికల్ ఆఫీసర్ వాసిం అక్రమ్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు పెరిగి దోమకాటుతో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని అందుకు సంక్షేమ శాఖ అధికారులు వెంటనే వైద్యాధికారులకు తెలియజేస్తే తమ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటారని ఆయన తెలియజేశారు సమావేశంలో ఏ ఎస్ డబ్ల్యు ఓ పి రఘురామయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతినిత్యం శుభ్రంగా స్నానాలు చేసి ఉతికిన బట్టలు ధరించి శుభ్రమైన ఆహారం తీసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు సమావేశంలో బాలికల సంక్షేమ అధికారిని మాధవీలతో మాట్లాడుతూ తమ హాస్టల్లో విద్యార్థినులకు తాము అన్నివేళలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు శివారెడ్డి శ్రీనివాసులు లావణ్య కుమారి మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన



వేంపల్లె, జూలై 21, ప్రభాతవార్త ః

ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన అందిస్తూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు వైకాపా వేంపల్లె మండల కన్వీనరు, ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, జగనన్న సచివాలయాల కన్వీనరు ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని 7వ సచివాలయంలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా సంక్షేమ పథకాలు అందని వారి కోసం ప్రత్యేక క్యాంపులతో పరిష్కారం దొరుకుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా చేపట్టిన జగనన్న సురక్ష ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రత్యేక క్యాంపులలో లబ్ధిదారులకు, ప్రజలకు ధ్రువపత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఎండీసీ డైరెక్టరు సల్మా, డిప్యూటి తహసీల్దారు శివలక్ష్మి, వైకాపా యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్, ఎంపీటీసీలు భారతి, కటిక చంద్రశేఖర్, రాజ్‌కుమార్, వార్డు సభ్యులు ముత్యాల అంజి, పోలేపల్లె గణేష్, సచివాలయ కన్వీనర్లు ముత్యాల రమేష్‌బాబు, చిలకల ప్రసాద్, పోలేపల్లె భాగ్యమ్మ, గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నుండి వైసిపిలోకి 30 కుటుంబాలు చేరిక

రైల్వేకోడూరు రూరల్, జులై 21 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలం కెవిఆర్ఆర్ పురం అరుంధతివాడకు చెందిన 30 కుటుంబాలవారు శుక్రవారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, చిట్వేలి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసుల రెడ్డి, రైల్వేకోడూరు వైసిపి నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కండువాలతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆస్వాధిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో అరంధతీయులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీనవర్గాలు, హరిజన, గిరిజన సంబంధిత వర్గాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను అన్నివర్గాల వారు ఆస్వాధించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గంలో ఏ పార్టీకి దక్కని అభిమానాన్ని వైసిపి వర్గానికి చెందిన వ్యక్తికి దక్కడం గొప్ప విషయమని వారు అన్నారు. మండలంలో ఎవరు ఎక్కడ ఉన్నా వైసిపిని ఆదరాభిమానాలతో ఆహ్వానించేవారు ఉన్నారని అన్నారు. దాదాపు 30 కుటుంబాలకు చెందిన అరుంధతీయులను వైసిపిలో చేర్పించడం అత్యంత సంతోషించదగ్గ విషయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సుధాకర్‌రాజు, రమేష్, నాగేంద్ర, సర్పంచ్‌లు ఆనాల కవితా చెంగల్‌రెడ్డి, నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, రైల్వేకోడూరుకు చెందిన ఉపసర్పంచ్ తోట శివసాయితో పాటు పలువురు మైనార్టీ నాయకులు కరిముల్లా, రవూఫ్, మహేశ్వర్‌రెడ్డి, కొప్పుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.59లక్షలతో రక్షణ గోడల నిర్మాణం

పీలేరు, జూలై 21 ప్రభాతవార్తః



పీలేరు-మదనపల్లె డిపోల పరిధిలో రూ.59లక్షలతో ఆర్టీసీ ఆస్తులకు రక్షణగోడలు నిర్మిస్తున్నట్లు పీడీటీ డైరెక్టర్ ఎ.రాజారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చిత్తూరు మార్గంలోని ఆర్టీసీ రక్షణగోడ నిర్మాణానికి రాజారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, ఆర్ఎం రాము కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ పీలేరులో రూ.40లక్షలు, కలికిరిలో రూ.14 లక్షలు మొలకల చెరువులో రూ.5లక్షలతో రక్షణ గోడలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాధరెడ్డి మాట్లాడుతూ దినదినాభివద్ధి చెందుతున్న పీలేరు నుంచి హైదరాబాదు, విజయవాడకు బస్సులు నడపాల్సిన అవసరం ఉందని అధికారులకు తెలిపారు. ప్రజలు కూడా ఆర్టీసీని ఆదరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పీడీటీ జిల్లా అధికారి రాము, డీఎం బండ్లకుమార్, బీఎస్ఎం బాబునాయక్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలన

పుల్లంపేట, జులై 21 ప్రభాతవార్త



పుల్లంపేట మండలంలో పోలింగ్‌స్టేషన్ 180 పుల్లంపేట హరిజనవాడ, పోలిసంగ్‌స్టేషన్ 205 రంగంపల్లె గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్‌లను రైల్వేకోడూరు అసెంబ్లి నియోజకవర్గ విఆర్ఓ శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో బిఎల్ఒల యాప్ ల పనితీరుపైన, హెచ్2హెచ్ సర్వే, ఫారం-6 తదితర విషయాలపై ఆయన పూర్తిగా పరిశీలించినట్లు పుల్లంపేట తహశిల్దారు కుమార్ పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుల్లంపేట ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం ఆయన నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశానికి అన్ని రాజకీయ పక్షాలు హాజరు కాలేదని పలువురు అక్కడున్న వారు పేర్కొనడం విశేషం.

# చిన్నారుల ఆచూకీ కనిపెట్టిన పోలీసులు

## 30 గంటల్లో తల్లిదండ్రులకు అప్పగింత

బద్వేలు అర్బన్, జూలై 21 ప్రభాతవార్త :



బద్వేలు పట్టణం సిద్దవటం రోడ్‌కు చెందిన ముగ్గురు పిల్లలు రెండు రోజుల క్రితం ఇంటి నుండి పారిపోయారు. వెంటనే వారి తల్లిదండ్రులు బద్వేలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణ కేసు నమోదు చేసి ధర్యాప్తు ముమ్మరం చేశారు. ఇంటి నుండి పారిపోయిన చిన్నారుల ఆచూకీ కోసం ముమ్మర గాలింపు చేపట్టిన ఎస్ఐ కత్తి వెంకటరమణ 30 గంటల లోపే వారి ఆచూకీ గుర్తించి వారి సిబ్బంది సహకారంతో బద్వేలుకు తీసుకువచ్చారు. చిన్నారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్ఐ కత్తి వెంకటరమణ పిల్లల ఆచూకీ కోసం చేసిన కృషి అభినందనీయమని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.రూరల్ సీఐ హనుమంత్ నాయక్ సమక్షంలో పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించారు.

# వైద్యం కోసం దాతల సహకారంతో రూ.2.22 లక్షలు విరాళం

## దాతలకు కృతజ్ఞతలు తెలిపిన షరీఫ్ భార్య బీబి

బద్వేలు అర్బన్, జూలై 21 ప్రభాతవార్త :



గత రెండు వారాల క్రితం నెల్లూరు రోడ్‌లో రోడ్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలైన షేక్ షరీఫ్‌కు మెరుగైన వైద్యం కోసం స్థోమత లేక గాజుల హరికృష్ణ, హబీబుల్లా వార్త విలేకరి వి.వి.రమణ దృష్టికి తీసుకురావడం జరిగింది. షరీఫ్‌కు మెరుగైన వైద్యం కోసం వార్త దినపత్రిక విలేకరి పలు గ్రూప్‌లలో దాతలు స్పందించాలంటూ పెట్టిన మెసేజ్‌కు పలువురు దాతలు తమ మానవత్వాన్ని చాటుకుంటూ రూ. 2.22లక్షలు నగదును శుక్రవారం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో షరీఫ్ భార్య బీబీకి మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, రేషన్ షాప్స్ డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ, బీసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్, మాస్క్ కమిటీ సెక్రటరి సరిటాల మౌలాలి, గాజుల హరికృష్ణ, హబీబుల్లా చేతుల మీదుగా అందజేశారు. అనంతరం షఫి భార్య బీబి మాట్లాడుతూ తన భర్త షరీఫ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలై వైద్యం చేయించుకునేందుకు పలువురు దాతలు సహృదయంతో ముందుకొచ్చి తమ వంతు సహాయం చేయడం పట్ల ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, నారాయణ, అనిల్ కుమార్, సరిటాల మౌలాలి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన షరీఫ్‌కు మెరుగైన వైద్యం కోసం తక్కువ సమయంలోనే దాతలందరూ స్పందించి వారి వైద్య చికితల కోసం సహకరించడం ఎంతో సంతోషకరమన్నారు.పలువురు దాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేశానికి ఆదర్శంగా సీఎం జగన్ పాలన

## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం, జూలై 21 ప్రభాతవార్తః



రాష్ట్రంలోని సీఎం జగన్ పరిపాలన యావత్తు భారతదేశానికి ఆదర్శంగా ఉందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం వాల్మీకిపురం, పంచాయతీ గొల్లపల్లె, దండువారిపల్లె, నాగంవారిపల్లె, పునుగుపల్లెల్లో జరిగిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధికి సంబంధించి అనేక రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అధ్యయనం చేస్తున్నాయని, పారదర్శక పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులను ప్రజలతో మమేకం చేయడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యమని ఈ కార్యక్రమం ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతి ఇంట వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును పర్యవేక్షించడంతో పాటు ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి లబ్ది చేకూరుతోందని , జన్మభూమి కమిటీల వలె దళారుల జోక్యం లేకుండా అవినీతికి తావు ఇవ్వకుండా సంక్షేమ పథకాల ఆర్థిక సహాయాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమచేయడం ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. కరోనా విపత్తుతో దేశం మొత్తం సంక్షోభంలో అతలాకుతలం అయినప్పటికి రాష్ట్రంలో సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించి ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి బిడ్డల కేశవరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, నాయకులు ప్రకాష్‌రెడ్డి, ఆనంద్, రాయుడు, సురేష్‌కుమార్‌రెడ్డి, రఘు, రవి, చలపతి, శ్రీనివాసులు, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, ఏఈలు జాకీర్‌హుస్సేన్, కమలాకర్‌రెడ్డి , సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

# అనంతరాజుపేట ఆసుపత్రికి మహర్దశ

## ముఖ్యమంత్రి సలహాదారు ధనంజయరెడ్డి, పంజం

రైల్వేకోడూరు రూరల్, జులై 21 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్నివిధాలుగా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి నుండి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. అదేకోవలో ముఖ్యమంత్రి సలహాదారుడు రక్కాసి ధనంజయ్యరెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డిలు పూర్తిస్థాయిలో అనంతరాజుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులకు ప్రణాళికలను ఏర్పాటు చేయాలని దశ దిశ నిర్ణయాలను వెల్లడించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మండలంలో ప్రాథమిక వైద్య కేంద్రాల్లో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట వైద్య కేంద్రాన్ని అభివృద్ధి పరిచి అందరికి ఆమోదయోగ్యకరంగా నిర్మాణాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వైసిపి ముఖ్య నాయకులు పంజం సుకుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత వీరవిధేయుడిగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆరాధిస్తూ మేజర్ పంచాయతి అయిన అనంతరాజుపేట పంచాయతికి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గురివిరెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జాబితా సరి చూసుకోవాల్సిన బాధ్యత రాజకీయ పక్షాలదే

## తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి

రాజంపేట అర్బన్, జులై 21 ప్రభాతవార్త



రాజకీయ పక్షాల ప్రతినిధులు ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అప్పుడే ఎలాంటి సమస్యలు తలెత్తవని రాజంపేట తహశిల్దారు ఎం.వి సుబ్రమణ్యంరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఓటర్ల తొలగింపు, మార్పులు, చేర్పులపై సమగ్ర సర్వేను నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా బిఎల్ఒల దృష్టికి తీసుకురావాలని కోరారు. కొత్త ఓటర్లను నమోదు చేయడం, నివాసంలో మార్పులు చేర్పులపై కూడా సమాచారం అందించాలని కోరారు. ప్రతి రాజకీయపార్టీ వారి తరపున బూత్‌లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులతో సమన్వయం చేసుకొని ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు సహరించాలని తహశిల్దారు కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతాప్‌రాజు, మణి, ఎంఎస్ రాయుడు, పూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నాయకులు, కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

జమ్మలమడుగు, జులై 21, ప్రభాతవార్త:



జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో శుక్రవారం పెద్దముడియం మండలం తెదేపా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్లు, యూనిట్, బూతు ఇన్‌ఛార్జిలతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పోల్ మేనేజ్‌మెంట్ పార్టీ బలోపేతం అంశాలపై మాట్లాడారు. మీ ప్రాంతాల్లో ఫేక్ ఓట్లు నమోదు చేయించి ఉంటే గుర్తించి అలాగే చనిపోయిన ఓటర్లను గుర్తించి తీసివేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, పెద్దముడియం మండలం తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికి ఆదర్శం

## - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



తంబళ్లపల్లె, జులై 21, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సీఎం దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అశేష జనవాహిని మధ్య జరిగిన జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలకు మించి ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి గడపలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తాండవిస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ప్రతిపక్ష నేత చంద్రబాబుకు, ఆయన కుమారుడు లోకేష్‌కు కానరావడం లేదని విమర్శించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజలు నన్ను మనసారా ఆశీర్వదించారని వారి సౌఖ్యం కోసం నిత్యం అందుబాటులో ఉండి అహర్నిశలు కృషి చేస్తానని మరో మారు అవకాశం ఇస్తే రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్రలు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించడానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభిందనీయమన్నారు. ఏ ఎమ్మెల్యే చేయలేని మల్లయ్యకొండ రోడ్డు, మారుమూల గ్రామాలకు తారురోడ్లు, సిమెంటురోడ్లు, తాగునీరు, జగనన్న పక్కా గృహాలు, గెస్ట్‌హౌస్ నిర్మాణాలు, పెద్దేరు ప్రాజెక్టు పార్కు, కాలువ మరమ్మతులు ఇలా అనేక అభివృద్ధి పనులకు తోడు సంక్షేమ పథకాలు, జగనన్న సురక్షతో చరిత్రలో లేని అభివృద్ధి జరిగినట్లు కొనియాడారు. తొలుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డికి ఐకేపీ మహిళా సంఘాలు మంగళహారతులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నీలూమైనుద్దీన్, శ్రీనివాసులు, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు కరీం, కోటిరెడ్డి, ఎంపీటీసీ, సరోజమ్మ, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ బార్గవ్‌రెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అజనప్ప, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

వేంపల్లె, జూలై 21, ప్రభాతవార్త ః



విద్యార్థులు భావిభారత ఇంజినీర్లుగా ఎదిగి సాంకేతిక సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆర్జీయూకేటీ కులపతి ఆచార్య కె.చెంచురెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఆర్.కె.వ్యాలీ క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో విద్యార్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించారు. మొదటి టాప్ 5 విద్యార్థులు కృష్ణాజిల్లా అవనిగడ్డకు చెందిన ఆకుల ప్రేమ్‌సాయి, కడప జిల్లా సోములవారిపల్లెకు చెందిన హరిణి, గోపవరం గ్రామానికి చెందిన వెంకట రామశరణ్య, నంద్యాల జిల్లా అవుకు గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ సమీర్, తదితరులకు ఆచార్య కె.చెంచురెడ్డి చేతుల మీదుగా అడ్మిషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న పేద విద్యార్తులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొదటిరోజు 444మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా శనివారంతో అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు. ఆగస్టు మొదటి వారంలో డిజిటల్ లిటరసీ తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ వైఎస్ గంగిరెడ్డి, డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి, ఏవో రామగోపాల్‌రెడ్డి, అకడమిక్ డీన్ రత్నకుమారి, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ఇమ్రాన్ షరీఫ్, ఆర్థిక అధికారి దినేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను ఇస్తున్న ఘనత జగన్ సర్కార్‌దే

## మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

రాజంపేట అర్బన్, జులై 21 ప్రభాతవార్త



ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సచివాలయం వ్యవస్థ ద్వారా అడిగి మరీ సర్టిఫికెట్లను అందజేస్తున్న ఘనత జగన్‌సర్కార్‌దేనని రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మన్నూరు పరిసర వీధుల పరిధిలోని వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని కౌన్సిలర్లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపానను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే సచివాలయం వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారన్నారు. సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేందుకే ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి అందజేస్తున్నామన్నారు. ఇంకా మున్సిపాలిటి ఫరిదిలో ఎవరైనా సర్టిఫికెట్లు అవసరమైన వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు పసుపులేటి సుధాకర్, కటారు చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ వడ్డె రమణ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య

రాజుపాళెం, జూలై 21, ప్రభాతవార్త.



మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శుక్రవారం ఇచ్చుకత్తుల కమాల్‌భాష(20) అనే యువకుడు ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈవిషయమై యస్ఐ రాజగోపాల్ కేసునమోదు చేసుకొని దార్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.పోలీసుల కథనం మేరకు కమాల్‌భాస తాపిపనులు చేయువాడని,ఇటీవల వెన్నునొప్పితో బాదపడుతు వైద్యం చేయించుకొంటున్నట్లు సమాచారం. వెన్నునొప్పితో ఆత్మహత్యకు పాల్పడినట్లు బందువులు పోలీసులకు తెలిపినట్లు సమాచారం.పోస్టుమార్టు నిమిత్తం శవంను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.